'మేడిగడ్డ'లో మరమ్మతులు

బరాజ్ వద్ద కొనసాగుతున్న మరమ్మతులు

మహదేవపూర్, జూన్ 23 : మండలంలోని అంబట్‌పల్లిలో ఉన్న లక్ష్మీ(మేడిగడ్డ) బరాజ్‌లో మరమ్మతులు కొనసాగుతున్నాయి. బరాజ్‌లో 7వ బ్లాక్‌లో 20వ పియర్ కుంగిన నేపథ్యంలో ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఆదేశాల మేరకు పనులు చేస్తున్నారు. సీఎస్‌ఎంఆర్‌ఎస్ (సెంట్రల్ సాయిల్ అండ్ పవర్ మె టీరియల్ రీసెర్చ్ స్టేషన్) నిపుణుల బృం దం పరిశోధనలు జరుగుతున్నాయి. బరాజ్‌లోని 85 గేట్లకు గానూ 84 గేట్లను ఎత్తా రు. 20వ గేట్ ఎత్తేందుకు వీలు కాకపోవడంతో ఆర్క్ గ్రౌగింగ్‌తో కట్ చేసి గేట్ విడి భాగాలను తొలగిస్తున్నారు. బరాజ్ దిగువన (డౌన్ స్ట్రీమ్) షీట్ పైల్స్, చెల్లా చెదురుగా ఉన్న సీసీ బ్లాక్ రీ అరేంజ్‌మెం ట్ ప నులు చివరి దశకు చేరాయి. బరాజ్ 7వ బ్లాక్‌లో చేపట్టిన గ్రౌటింగ్ పనులు తుది దశకు చేరాయి. బరాజ్‌లో ప్రస్తుతం సు మారు 1500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. వర్షం కారణంగా 7వ బ్లాక్ వద్ద చేపట్టిన పనులకు కొంత ఆటంకం ఏర్పడింది. 7వ బ్లాక్ వరకు వేసిన మట్టి రహదారి వర్షం కారణంగా బురదమయమైంది. దీంతో పనుల వద్దకు యంత్ర సామగ్రి తరలింపు, రాకపోకలకు అంతరాయం కలిగింది. భారీ వర్షాలు కురిస్తే మేడిగడ్డ బరాజ్‌లో వరద ఉధృతి పెరిగి మరమ్మతులు నిలిచిపోనున్నాయి.

మధుకుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తాం

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ములుగు రూరల్, జూన్ 23: పార్ల మెంట్ ఎన్నికల విధుల్లో అస్వస్థతకు గురై హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ శనివారం మృతిచెందిన ఉపాధ్యాయుడు పోరిక మధుకుమార్ కుటుంబానికి రూ.6లక్షల సాయం అందిస్తామని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలిపారు. ఈ మేరకు మదనపల్లిలో మధుకుమార్ భౌతికదేహంపై ఆయన పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. యూటీఎఫ్ సహాయ నిధి నుంచి రూ.6లక్షలు ఇస్తామని తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావా రవి, గప్ప సమ్మారావు, టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోరిక సర్వన్‌కుమార్, అనంతరామ్, రామ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి 'నాగుర్ల' పరామర్శ


నివాళులర్పిస్తున్న నాగుల వెంకన్న

చిట్యాల(మొగుళ్లపల్లి), జూన్ 23 : మండలంలోని బంగ్లాపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోనె అశోక్‌కుమార్తె వర్ష అనారోగ్యంతో శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వర్ష మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహం వద్ద నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొడాలి రమేశ్, జడ్పీటీసీ జోరుక సదయ్య, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, నాయకులు రాములు, కుమార్, యువరాజు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవాలి

రక్తదాతలకు సర్టిఫికెట్స్ అందిస్తున్న ఎస్సై, ట్రస్ట్ సభ్యులు

తాడ్వాయి, జూన్ 23: రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలవాలని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని దామరవాయిలో ఆదివారం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దామరవాయితో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేశారు. రక్తదాతలకు ట్రస్ట్ సభ్యులు ఎస్సై చేతులమీదుగా సర్టిఫికెట్స్‌ను అందించారు. రక్తదానం చేసేందుకు యువకులు ముందుకు రావడం సంతోషంగా ఉందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి రాకేశ్, గ్రామ యువకుడు కార్తీక్ ఉన్నారు.

సమాచారం ఇవ్వాలి

వెంకటాపురం(నూగూరు) : గ్రామాల్లో అపరిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్సై తిరుపతిరావు తెలిపారు. ఆదివారం సీతారాంపురంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగాం నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

తాలు, తేమ పేరుతో కోత

- కొనుగోలు కేంద్రాల్లో మోసం
- డబ్బులు చేతికొచ్చే సమయంలో వెలుగు చూసిన వైనం
- లబోదిబోమంటున్న రైతులు
- ట్రక్ షీట్లు ఇవ్వరు.. మిల్లర్ల పేరు చెప్పరు
- బినామీ ఖాతాల నుంచి రైతుల ఖాతాల్లోకి డబ్బులు

ఏటూరునాగారం మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం (ఫైల్)

ఏటూరునాగారం, జూన్ 23: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంలో కోత విధించి చేసిన మోసం ఆలస్యంగా తెలియడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, మిల్లర్లు కుమ్మక్కయ్యారా? లేక ధాన్యం సరిగా లేక మిల్లర్లు ఇబ్బంది పెట్టారా? అనేది తెలియదు కానీ, ధాన్యంలో తాలు, మాయిశ్చర్ పేరుతో మిల్లర్లు కోత పెట్టినా అధికారులు పట్టించుకోలేదు. తూకం వేసినప్పుడు కాకుండా డబ్బులు చేతికి వస్తున్న సమయంలో తాము మోసపోయామని తెలిసి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించి అమ్ముకునే సమయంలో వేలాది రూపాయలు నష్టపోయారు. మండల కేంద్రంలోని జీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో పలువురు రైతులు ధాన్యం విక్రయించారు. సుమారు 30లారీల వరకు ఇక్కడ విక్రయాలు జరిగాయి. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన తర్వాత కురిసిన అకాల వర్షాలకు ధాన్యం తడవడాన్ని నిర్వాహకులు వరంగా మార్చుకున్నారు. మిల్లర్లు తాలు, మాయిశ్చర్ సరిగా లేదంటూ కోత పెట్టారు. ధాన్యం విక్రయించిన తర్వాత రైతుల ఖాతాల్లో జమ కావాల్సిన డబ్బులు కొంత మంది బినామీల ఖాతాల్లోకి చేరడం, వారు విడిపించి రైతులకు ఇవ్వడం వంటి అక్రమాలు చోటుచేసుకున్నాయి. మండల కేంద్రంలో అనేకమంది రైతులు నష్టపోయారు. కనీసం కోత విధించిన తర్వాత ఎంత ధాన్యం కోత పెట్టారో వివరాలు చెప్పడం లేదని, మిల్లర్ పేరు కూడా చెప్పడంలేదని రైతులు అంటున్నారు. ధాన్యం విక్రయించిన రైతుకు సెంటర్ నుంచి ఎంత తూకం జరిగిందో స్లిప్ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఇలాంటివేమీ ఇవ్వడం లేదు. తూకం వేసిన తర్వాత ధాన్యం లారీల్లో లోడింగ్ చేసే వరకు తిప్పలు పడాల్సిందే. మిల్లర్‌కు పంపే సమయంలో ఎంత ధాన్యం పోతున్నాయి? ఏమిల్లుకు వెళుతున్నాయి? ఇందులో ఎంత మంది రైతులకు చెందిన ధాన్యం ఉందనే వివరాలు ఉండాలి. కానీ నిర్వాహకులు మాత్రం ఇవేమీ తెలియజేయకుండానే ధాన్యంలో కొంత కట్ అయిందని, వచ్చిన డబ్బులు ఇవే అంటూ ఇస్తున్నారు. ఇదేం పద్ధతో రైతులకు అర్థం కాకుండా పోయింది. ఒక్కో రైతు వద్ద 3 నుంచి 7కేజీల వరకు కోత పెట్టినట్లు తెలుస్తోంది. పెట్టుబడి పెట్టి పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతే మళ్లీ కోత విధించి మరింత నష్టం చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన జాడి సమ్మయ్య, గోగు మల్లయ్య, సునారికాని భిక్షపతి, జాడి భోజారావు, దుర్గం మల్లయ్య, కొండగర్ల ముత్తయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, రామనాథం, రమేశ్ వంటి అనేక మంది అమాయక రైతులు కొనుగోలు కేంద్రంలో విక్రయించి నష్టపోయారు. వారం రోజుల్లో పడాల్సిన డబ్బులు నెల రోజులకు పడుతున్నాయంటూ రైతులు చెబుతున్నారు.

ధాన్యంలో కోత పెట్టి నష్టం చేశారని చెబుతున్న రైతులు

రూ.23వేలు కట్ చేశారు

నేను 12 ఎకరాలు సాగు చేసిన. 425 బస్తాల దిగుబడి వచ్చింది. జీసీసీ కొనుగోలు కేంద్రంలో అమ్మిన. నా ధాన్యం తూకం వేసిన ప్రకారం రూ.3.44లక్షలు రావాల్సి ఉండే. రూ. 3.21 లక్షలు మాత్రమే వచ్చాయి. నా ఖాతాలో కాకుండా కిరణ్ అనే వ్యక్తి నాకు డబ్బులు ఇచ్చాడు. ఇంకా రూ. 23 వేలు రావాల్సి ఉంది. అడిగితే కట్ అయ్యాయని సెంటర్ నిర్వాహకులు చెప్పారు. సెంటర్‌లో మోసపోయాం.

- గోగు మల్లయ్య, ఏటూరునాగారం

95 బస్తాలకు 3క్వింటాళ్లు కోత పెట్టిన్రు

సెంటర్‌కు 95బస్తాలు పంపితే మూడు క్వింటాళ్ల ధాన్యం కోత పడింది. నాకు రూ.6వేల వరకు నష్టం జరిగింది. అడిగితే కట్ అయ్యాయంటున్రు. ట్రక్ షీట్ చూపించడం లేదు. ఏ మిల్లుకు పంపారో చెప్పడం లేదు. క్వింటాకు 8కేజీల వరకు కట్ చేశారు. డబ్బులు కూడా వేరే ఖాతాల్లో వేసుకుని మాకు ఇస్తున్నారు. అంబేద్కర్‌నగర్‌లోనే 20 మంది వరకు ఇలా నష్టం జరిగింది. తూకం వేసేప్పుడు స్లిప్ కూడా ఇవ్వడం లేదు.

- సునారికాని భిక్షపతి

4క్వింటాళ్ల డబ్బులు కట్ చేసిన్రు

కేంద్రానికి 130 బస్తాలు తీసుకెళ్లిన. తూకం వేస్తే 52 క్వింటాళ్లు అయ్యాయి. కానీ 48 క్వింటాళ్లకే డబ్బులు పడ్డయి. నాలుగు క్వింటాళ్ల వరకు నష్టపోయాం. రూ.10 వేలు రావాల్సి ఉంది. అడిగితే ఇవ్వడం లేదు. ట్రక్ షీటు చూపించడం లేదు. మిల్లు వారు కట్ చేశారని చెబుతున్నరు. తక్కువ వచ్చిన డబ్బులు అడిగితే ఇవ్వడం లేదు. ఎక్కడ కోత పెడుతున్నారనేది తెలియడం లేదు.

- రామటెంకి రాజ్‌కుమార్

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నూతన మసీదు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, జూన్ 23 : మైనార్టీల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్‌కాలనీలో జిల్లాలోని ముస్లిం మైనార్టీల కోసం రూ. 15 లక్షల నిధులతో చేపట్టనున్న నూతన మసీదు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముస్లిం, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభు త్వం రానున్న రోజుల్లో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ములుగు రూరల్, జూన్ 23: కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టీఎస్ దివాకర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు నేరుగా వచ్చి వినతులు సమర్పించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు, తొమ్మిది మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పక హాజరుకావాలని ఆదేశించారు.

ముగిసిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

బహుమతులను ప్రదానం చేస్తున్న సాంబయ్య

గణపురం, జూన్ 23: యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు ఆదివారం ముగిశాయి. విజేతలకు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మాడిశెట్టి రవీందర్ ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి మొత్తం 10 టీమ్‌ల క్రీడాకారులు పాల్గొన్నాయి. ఫైనల్స్‌లో మండల కేంద్రానికి చెందిన టీమ్, నైన్ పాక టీమ్‌లు తలపడగా మండల కేంద్రానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ టీమ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి విన్నర్‌గా, నైన్‌పాక టీమ్ రన్నర్‌గా నిలువగా బహుమతులను ప్రదానం చేశారు. క్రీడాకారులకు కంచర్ల సతీష్ అన్నదానం, బీజేపీ మండల అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య బహుమతుల దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో క్రీడల నిర్వహణకు చేయూత అందించినట్లు తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు మాడిశెట్టి రవీందర్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు ముక్కెర సుఖేందర్, కల్లూరి సతీష్, జిట్టబోయిన సదయ్య, రాజు, అంజద్‌పాషా, మోటపోతుల చందర్‌గౌడ్, గుడాల తిరుపతి, ఎన్నండ్ల శంకర్ పాల్గొన్నారు.

డ్రెయినేజీలో భగీరథ పైపు లీకేజీ

డ్రైనేజీలో పైపు లీకై పైకి వస్తున్న నీరు

ఏటూరునాగారం, జూన్ 23: మండల కేంద్రంలో అంబేద్కర్‌నగర్ నుంచి నందమూరినగర్ వైపు వెళ్లే దారిలో ఉన్న డ్రెయినేజీ కాల్వలో మిషన్ భగీరథ తాగునీటి పైపు లీకవుతోంది. తాగునీటి పైపులు డ్రెయినేజీ కాల్వలో నుంచి వేయగా జాయింట్ సమీపంలో లీకేజీ ఏర్పడింది. నీటిని వదిలినప్పుడు పైపుల నుంచి లీకేజీ వాటర్ చిమ్ముతోంది. సరఫరా నిలిపిన తర్వాత డ్రెయినేజీలోని కలుషిత నీరు పైపులోకి వెళ్తోంది. దీంతో ఇళ్లకు కలుషితమైన నీళ్లు సరఫరా అవుతున్నాయి. డ్రెయినేజీలో ప్లాస్టిక్ పైపులు వేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించకుంటే ఈ ప్రాంత వాసులు కలుషిత నీరు తాగి రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరు

చిట్యాల, జూన్ 23 : ప్రజాసమస్యల పరిష్కారానికి సీపీఐ పోరాడుతోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్ ప్రాంగణంలో మహేందర్ అధ్యక్షతన పార్టీ మండల మహాసభను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. సీపీఐ జిల్లా నాయకులు మహేందర్, ప్రవీణ్‌కుమార్, క్యాత రాజ్, సతీశ్ తదితరులున్నారు.

దోపిడీ లేని సమాజం కోసం పోరాడాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు

కృష్ణకాలనీ, జూన్ 23: దోపిడీ లేని సమాజం కోసం పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రిన్సిపాల్‌గా గడప శేఖర్ వ్యవహరించగా, సాయిలు మాట్లాడారు. ఆర్థిక సమానత్వం రావాలని, విద్య, వైద్యం ఉచితంగా అందించాలని కోరారు. శ్రమకు తగిన ఫలితం అందించాలని, దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. పోరాడి సాధించిన ఉపాధి హామీ, సమాచార హక్కు, అటవీ హక్కు చట్టాలను కేంద్రంలోని బీజేపీ సర్కార్ తూట్లు పొడుస్తోందన్నారు. రాష్ట్రంలోని సింగరేణి బొగ్గు బ్లాక్‌ను వేలం వేయటం దుర్మార్గమని అన్నారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, సింగరేణి ప్రాంతంలో బొగ్గు బ్లాకులను వేలం వేయొద్దని, బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే అప్పగించాలని ఈనెల 28వ తేదీన జిల్లా కేంద్రంలో ఆందోళన చేస్తామని చెప్పారు. పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్యతోపాటు ఆకుదారి రమేశ్, మేకల మహేందర్, దువ్వల భారతక్క, ధనంజయ్, కోసరి రమేశ్, కొడాలి అశోక్, వెలిశెట్టి ప్రమీల, ప్రభాకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థి అదృశ్యం

అక్షయ్(ఫైల్)

కాశీబుగ్గ, జూన్ 23: బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామానికి చెందిన మద్దెవేణి అక్షయ్ ములుగురోడ్డు సమీపంలో అదృశ్యమైనట్లు తండ్రి రవీందర్ మట్టెవాడ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. అక్షయ్ జయముఖి ఇంజి నీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదు వుతున్నాడు. ఫీజు కోసం అతడికి రూ. 5100 ఇవ్వగా, రూ. 3900 కట్టి మిగతా డబ్బులు సొంతానికి వాడుకోవడంతో తండ్రి మందలించాడు. దీంతో శుక్రవారం బస్సులో వచ్చి ములుగురోడ్డు జంక్షన్‌లో దిగాడు. కాలేజీకి వెళ్లకపోవడంతో స్నేహితులు, బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. విద్యార్థి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మట్టెవాడ పోలీసులు తెలిపారు.

'దళితబంధు' నిధులు విడుదల చేయాలి

కాటారం, జూన్ 23: బీఆర్ఎస్ పాలనలో దళితబంధు పథకం రెండో విడుతలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే యూనిట్లు మంజూరు చేయాలని దళిత బంధు సమితి జిల్లా అధ్యక్షుడు సంపత్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో దళితబంధు లబ్ధిదారులు, ఎమ్మార్పీఎస్, బీజేపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితబంధు సమితి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్ : పూర్వ విద్యార్థులతో గురువులు

గణపురం : 2000-01 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల బృందం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్హర్, జూన్ 23: మండలంలోని తాడిచర్ల ప్రభుత్వ పాఠశాలలో 1989-1990 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు 34 ఏళ్ల తర్వాత ఆదివారం స్కూల్‌లో కలుసుకున్నారు. ఒకరి నొకరు పలకరించుకొని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం గురువులు కృష్ణమాచారి, మల్క భాస్కర్‌రావు, గట్టు మధుకర్, రాంబాబు, శ్రీహరిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మోహన్‌రావు, సంపత్‌రావు, వెంకట్రాజం, శంకర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

గణపురంలో..

గణపురం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి ఒకరి నొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు కప్పల నర్సయ్య, పుప్పాల రామారావు, సామంతుల వీరయ్య, నాంపల్లి రామ్మోహన్‌రాజును పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి సత్కరించి జ్ఞాపికలను అందించారు. పూర్వ విద్యార్థులు నారగాని కిశోర్, మామిడి అశోక్, శంకర్, గండి స్వప్న, రావుల విజయ, గోపాల్, అరుణ, ఇంజపల్లి ప్రవీణ్, ఆరుముళ్ల ప్రభాకర్, నాగరాజ్, చిరంజీవి, శ్రీధర్, శివ, సృజన, తిరుమల, ఉమ పాల్గొన్నారు.

శ్రీనివాస్, జ్యోతిరెడ్డిలను సన్మానిస్తున్న ఉద్యమకారులు

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ములుగు రూరల్, జూన్ 23 : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్య మకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం ఫోరం జిల్లా అధ్యక్షుడు మురహరి భిక్షపతి అధ్యర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఉద్యమకారులతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఏ పార్టీ ప్ర భుత్వం ఏర్పడినా ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యతిస్తే ఆ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. అనంతరం శ్రీనివాస్, జ్యోతిరెడ్డిలను జిల్లా ఉద్యమకారులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కోగిల మహేశ్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

జిల్లాలో మోస్తరు వర్షం

భూపాలపల్లి రూరల్, జూన్ 23: జిల్లాలో ఆదివారం ఉదయం 8.30 గంటల వరకు 14.2 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మహదేవ్‌పూర్ మండలంలో 10.4 మిల్లీమీటర్లు, పలిమెలలో 54.2, మహాముత్తారంలో 3.4, కాటారంలో 7, టేకుమట్లలో 19.4, మొగుళ్లపల్లిలో 16.8, చిట్యాలలో 18, రేగొండలో 4.3, గణపురంలో 16.2, మల్హర్‌రావులో 7.4, భూపాలపల్లి మండలంలో 4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వివరించారు.

రామప్ప అద్భుతం..

వెంకటాపూర్, జూన్ 23 : రామప్ప శిల్పకల అద్భుతంగా ఉందని అంతర్జాతీయ బాడ్మింటన్ క్రీడాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండలంలోని రామప్ప ఆలయాన్ని ఆయన సందర్శించగా, ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట, పోలీస్, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు. కాగా, ఆదివారం ఆలయం విద్యార్థులతో సందడిగా మారింది.

మహిళల రక్షణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

కృష్ణ కాలనీ, జూన్ 22: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు పెరిగాయని టీఎస్ ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహిళల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఉద్యోగం, కూలి పనులు చేసే ప్రదేశాల్లో రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు. రక్షక భటులతోనే అభద్రత నెలకొందని, ఇటీవల కాళేశ్వరం ఎస్సై ఘటన మరువకముందే నాగర్‌కర్నూల్ జిల్లా మొల్ల చింతలపల్లిలో కూలి పనికి రాలేదని చెంచు మహిళపై పాశవికంగా దాడి చేసి, నిప్పంటించారని తెలిపారు. ఇసుక మాఫియా ఏవిధంగా ఉందో ఈ ఘటన ఒక నిదర్శనమని పేర్కొన్నారు. బాధిత మహిళా కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

పూసూరు వద్ద గోదావరిలోకి చేరిన వరద

గోదావరిలోకి చేరిన కొత్తనీరు

పూసూరు వద్ద జలకళ

వాజేడు,జూన్ 23 : చత్తీస్‌గఢ్, మహారాష్ట్రాలతో పాటు స్థానికంగా కురుస్తున్న వర్షాలకు తోడు కన్నాయిగూడెంలోని సమ్మక్క బరాజ్ నుంచి నీరు విడుదల కావడంతో మండలం మీదుగా ప్రవహిస్తున్న గోదావరిలోకి కొత్తనీరు చేరి జలకళను సంతరించుకుంది. పూసూరు గ్రామం వద్ద ఉన్న గోదావరి నీటిమట్టం పెరగడంతో జాలర్లు చేపలవేటలో నిమగ్నం అయ్యారు.

విద్యుదాఘాతంతో ఎద్దు, పాడి గేదె మృతి

చిట్యాల/ఏటూరునాగారం, జూన్ 23 : విద్యుదాఘాతంతో ఆదివారం వేర్వేరు చోట్ల ఎద్దు, పాడి గేదె మృత్యువాత పడ్డాయి. చిట్యాల మండలం బావుసింగ్‌పల్లికి చెందిన బండి కర్రె ఓదెలు తన ఎడ్లతో వ్యవసాయ పనిచేసిన తర్వాత మేతకు వదిలాడు. అక్కడే విద్యుత్ వైర్లు తెగి కింద పడి